GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం
# విశాఖపట్నం

---

# గీతం నర్సింగ్ కోర్సులలో ప్రవేశాలు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ మరియు ఎమ్మెస్సీ నర్సింగ్ కోర్సులలో 2018 సంవత్సరానికి గాను ప్రవేశాలకు ఈ ఏడాది దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మి తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షలలో సైన్స్ సబ్జెక్టులతో 45 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ నర్సింగ్ బ్రిడ్జ్ కోర్సు 45 శాతం ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఎమ్మెస్సీ నర్సింగ్ ప్రాక్టీషనర్ ఇన్‌క్రిటికల్‌కేర్ కోర్సులో ప్రవేశం పొందగోరేవారు బిఎస్సీ నర్సింగ్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఏడాది వృత్తి అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుదన్నారు. ఎమ్మెస్సీ నర్సింగ్ లో ప్రవేశం పొందిన వారికి నెలకు 10 వేల రూపాయల ఉపకారవేతనం (స్టైపండ్) ఉంటుందన్నారు.

విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ **www.gitam.edu** ద్వారా దరఖాస్తులును డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ కార్యాలయానికి అందే విధంగా పంపాల్సి ఉంటుందని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 0891-2727236, 2866555,9703430511, 7331136730 లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

**తేది: 04-07-2018,**

**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి